ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



సోమవారం | 13-04- 2026 | సంపుటి: 17, సంచిక: 11, | నిజామాబాద్, | పేజీలు: 8, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


# పోలీస్ స్టేషన్‌కు మంగ్లీ

## పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన ఫోక్ సింగర్

**రూ.10 లక్షలు డిమాండ్ చేశాడని వ్యక్తిపై ఆరోపణ**

**డబ్బు ఇవ్వకపోతే దుష్ప్రచారం చేస్తానని బెదిరింపులు**

**మైక్రోఫైనాన్స్ మోసం ఆరోపణల నేపథ్యంలో ఉద్రిక్తత**

**"ప్రతిష్ట దెబ్బతీయడానికే కుట్ర" అంటూ మంగ్లీ వ్యాఖ్య**

**పరస్పర ఫిర్యాదులతో కేసు దర్యాప్తు కొనసాగింపు**



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాకలం) : హైదరాబాద్‌లో ఫోక్ సింగర్ మంగ్లీకి సంబంధించిన వివాదం మరింత వేడెక్కింది. ఇప్పటికే మైక్రోఫైనాన్స్ పేరుతో మోసం చేశారనే ఆరోపణలతో కేసు నమోదైన నేపథ్యంలో, తాజాగా ఆమె స్వయంగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం ఈ వ్యవహారానికి కొత్త మలుపు తిప్పింది.

మంగ్లీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, సింగపోగు సుబ్బు అనే వ్యక్తి తనపై అసత్య ఆరోపణలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. తన కార్యాలయానికి వచ్చి రూ.10 లక్షలు డిమాండ్ చేశాడని, ఆ డబ్బు ఇవ్వకపోతే మీడియాలో

తరువాయి 2వ పేజీలో...



- హర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలని అమెరికా నౌకాదళానికి ఆదేశం
- ఇరాన్ నేవీ, సైన్యంపై తీవ్ర ఆరోపణలు చేసిన ట్రంప్
- ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల్లో పాల్గొన్న కీలక ప్రతినిధులు
- జలసంధిలో మైన్లను ధ్వంసం చేయాలని అమెరికా ఆదేశాలు
- ప్రపంచ చమురు రవాణాపై ప్రభావం ఉండొచ్చని అంతర్జాతీయ ఆందోళన

## ఇరాన్-అమెరికా శాంతి చర్చలు

# విఫలం

## అణు కార్యక్రమంపై ఒప్పందం కుదరలేదని ట్రంప్ వ్యాఖ్య

ఇస్లామాబాద్, ఏప్రిల్ 12; అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన కీలక శాంతి చర్చలు విఫలమవడంతో అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మధ్యవర్తిత్వంతో జరిగిన ఈ చర్చల్లో అణు కార్యక్రమంపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ పరిణామంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు ప్రకటించారు. చర్చల అనంతరం తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో స్పందించిన ట్రంప్, ఇరాన్ తన అణు ఆకాంక్షలను వదులుకోవడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. అస్థిర వ్యక్తుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటాన్ని ప్రపంచం అనుమతించలేదని, "ఇరాన్‌కు అణ్వస్త్రం ఎప్పటికీ దక్కదు" అని స్పష్టం చేశారు. ఇరాన్-అమెరికా చర్చల్లో అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ పాల్గొన్నట్లు తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# టీఆర్ఎస్ పునరాగమనం?

## బీఆర్ఎస్ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచనలో పార్టీ : కేటీఆర్

2లో

**రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగానే పోటీ**

**గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పొరపాట్లను అంగీకరించిన బీఆర్ఎస్ నాయకత్వం**

# గాన గంగ నిశ్శబ్దం



- భారతీయ సంగీత ప్రపంచానికి తీరని లోటు
- ముంబై బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- తీవ్ర నీరసం, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిక
- పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స
- కుటుంబ సభ్యులు అధికారికంగా మరణ వార్త ధృవీకరణ

2లో




# ఇరాన్-అమెరికా శాంతి చర్చలు విఫలం

మొదటి పేజీ తరువాయి...
చర్చలు చాలా అంశాల్లో సానుకూలంగా జరిగినప్పటికీ అణు కార్యక్రమంపై మాత్రం ఇరాన్ మొండిగా వ్యవహరించిందని ట్రంప్ ఆరోపించారు. చర్చలు విఫలమైన నేపథ్యంలో వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలని అమెరికా నౌకా దళానికి ఆదేశించినట్లు ట్రంప్ వెల్లడించారు. జలసంధిలోకి ప్రవేశించే లేదా బయటకు వెళ్లే ఏ నౌకనైనా నిలిపివేయాలని సూచించినట్లు చెప్పారు. అంతేకాకుండా జలసంధిలో ఇరాన్ అమర్చిన మైన్లను ధ్వంసం చేయాలని, ఇరాన్‌కు అక్రమంగా టోల్ చెల్లించిన ఓడలను అంతర్జాతీయ జలాల్లో అడ్డుకోవాలని కూడా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. తమపై లేదా శాంతియుతంగా ప్రయాణించే నౌకలపై కాల్పులు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాలో సుమారు ఐదో వంతు హర్మూజ్ జలసంధి ద్వారానే జరుగుతుంది.

ఈ నేపథ్యంలో అమెరికా తీసుకున్న తాజా నిర్ణయంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనకు దారితీసింది. హర్మూజ్ జలసంధి దిగ్బంధనం జరిగితే చమురు ధరలు పెరగడంతో పాటు గ్లోబల్ వాణిజ్యానికి భారీ దెబ్బ తగిలే అవకాశముందని అంతర్జాతీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పోలీస్ స్టేషన్‌కు మంగ్లీ

మొదటి పేజీ తరువాయి...తనపై దుష్ప్రచారం చేస్తానని బెదిరించాడని ఆరోపించారు. ఇప్పటికే న్యాయవాది సుబ్బారావు మైక్రోఫైనాన్స్ వ్యాపారం పేరుతో కోట్ల రూపాయలు మోసం చేశారంటూ మంగ్లీపై ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ కేసుతో మొదలైన ఈ వివాదం ఇప్పుడు పరస్పర ఆరోపణలు, కౌంటర్ ఫిర్యాదులతో మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా మంగ్లీ మీడియాతో మాట్లాడుతూ, తనపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీయడానికే కొందరు కావాలనే కుట్ర పన్నుతున్నారని, సెలబ్రిటీ కావడంతో టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఇక ఈ వివాదంలో యాంకర్ శ్రీముఖి పేరు కూడా రావడం చర్చనీయాంశమైంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం తనతో పాటు ఇతరుల పేర్లను లాగుతున్నారని మంగ్లీ పేర్కొన్నారు. మరోవైపు, ఇరు పక్షాల నుంచి ఫిర్యాదులు నమోదవడంతో పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# గాన గంగ నిశ్శబ్దం



**భారతీయ సంగీత ప్రపంచానికి తీరని లోటు**
**ముంబై బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస**
**తీవ్ర నీరసం, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిక**
**పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స**
**కుటుంబ సభ్యులు అధికారికంగా మరణ వార్త ధృవీకరణ**
**సోమవారం అభిమానుల సందర్శనార్థం పార్థివదేహం ఏర్పాటు**
**శివాజీ పార్కులో అంత్యక్రియలు నిర్వహణ..**

ముంబై, ఏప్రిల్ 12;
భారతీయ సంగీత ప్రపంచంలో ఒక మహత్తర యుగానికి ముగింపు పలికింది. ప్రముఖ గాయని ఆశా భోంస్లే ఇక లేరు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆదివారం మధ్యాహ్నం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆమె మరణంతో భారతీయ సంగీత ప్రపంచం ఒక గొప్ప గానగాంధర్విని కోల్పోయింది. తీవ్ర నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆశా భోంస్లేను కుటుంబ సభ్యులు శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో వైద్యులు వెంటనే ఐసీయూకి తరలించి ప్రత్యేక చికిత్స అందించారు. అయినప్పటికీ వైద్యుల ప్రయత్నాలు ఫలించక ఆదివారం మధ్యాహ్నం ఆమె కన్నుమూశారు. ఆమె మరణ వార్తను కుమారుడు ఆనంద్ భోంస్లే, మనవరాలు జానై భోంస్లే అధికారికంగా ధృవీకరించారు. ఈ వార్త తెలిసిన వెంటనే దేశవ్యాప్తంగా సినీ, సంగీత రంగ ప్రముఖులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అనేక మంది ప్రముఖులు ఆమె మరణంపై సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె పార్థివదేహాన్ని సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ముంబైలోని ఆమె నివాసంలో అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ముంబైలోని శివాజీ పార్కులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రి యలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆశా భోంస్లే భారతీయ సంగీత చరిత్రలో అజరామరమైన స్థానాన్ని సంపాదించిన గాయని. దిగ్గజ గాయని లతా మంగేష్కర్‌కు ఆమె స్వయానా సోదరి. బ్రిటీష్ ఇండియాలోని సాంగ్లీ స్టేట్‌లో 1933 సెప్టెంబర్ 8న జన్మించిన ఆశా భోంస్లే చిన్న వయసులోనే సంగీతంలో ప్రవేశించారు. 1943లో ప్రారంభమైన ఆమె సంగీత ప్రయాణం ఎనిమిది దశాబ్దాలకు పైగా కొనసాగింది. ఈ దీర్ఘ సంగీత ప్రయాణంలో ఆమె 20కి పైగా భాషల్లో 12,000కు పైగా పాటలు పాడి అరుదైన రికార్డు సృష్టించారు. ఆమె గాన ప్రతిభకు గుర్తింపుగా 2011లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి పలు భారతీయ భాషల్లో కూడా ఆమె అనేక హిట్ పాటలు పాడి కోట్లాది మంది అభిమానులను సంపాదించారు. తెలుగు సినీ సంగీతంలో కూడా ఆశా భోంస్లే పాడిన పలు పాటలు శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. గానంలో ఆమె చూపిన వైవిధ్యం, భావప్రకటన, శైలీ ప్రత్యేకత ఆమెను ఇతర గాయకుల కంటే భిన్నంగా నిలబెట్టాయి. ఆమె మరణం భారతీయ సంగీత ప్రపంచానికి తీరని లోటు.

# టీఆర్ఎస్ పునరాగమనం?

## బీఆర్ఎస్ పేరును మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచనలో పార్టీ : కేటీఆర్



**రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగానే పోటీ**
**గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పొరపాట్లను అంగీకరించిన బీఆర్ఎస్ నాయకత్వం**
**ప్రజలతో ఏర్పడిన దూరాన్ని తగ్గించే దిశగా చర్యలు**
**కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విమర్శ**
**డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 179కి పెరుగుతాయని వ్యాఖ్య**
**కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్న ధీమా వ్యక్తం చేసిన కేటీఆర్**

మంచిర్యాల జిల్లా, ఏప్రిల్ 12;
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో జరిగిన కార్యక్రమం అనంతరం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ వ్యూహాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ పేరును తిరిగి టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి)గా మార్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ పొత్తులు పెట్టుకోకుండా బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీ పునర్వ్యవస్థీకరణతో పాటు ప్రజలతో మళ్లీ బలమైన అనుబంధం ఏర్పరచుకోవడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కొన్ని పొరపాట్లు చేసిందని కేటీఆర్ అంగీకరించారు. ఆ తప్పుల వల్ల ప్రజలు మరియు పార్టీ నాయకత్వం మధ్య కొంత దూరం పెరిగిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి లోపాలను గుర్తించినట్లు వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగేందుకు అవసరమైన మార్పులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "చంద్రుడిపై కొన్ని మబ్బులు కమ్మినంత మాత్రాన చంద్రుడు కనుమరుగవడు. అవి తొలగిన తర్వాత మళ్లీ ప్రకాశిస్తాడు. అలాగే బీఆర్ఎస్ కూడా తాత్కాలికంగా వెనుకబడ్డా త్వరలోనే పుంజుకుని అధికారంలోకి వస్తుంది. కే. చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# విఓఏ నియామకంలో నిబంధనలు గాలికే..

**- తాడిచెర్ల 'జీవనజ్యోతి' వీఓఏ నియామకంపై వివాదస్పదం**
**- నిబంధనలు గాలికే వదిలేశారని ఎస్ హెచ్ జీ సభ్యుల ఆగ్రహం**




మల్హర్, ఏప్రిల్ 12 ప్రజాకలం ప్రతినిధి...
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్లలో 'జీవనజ్యోతి' వీఓఏ నియామకంలో ఏపిఎం, సిసి లు నిబంధనలు గాలికి వదిలేశారని స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం ఎంపిక చేసిన కొత్త వీఓఏ నియామక ప్రక్రియలో నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారని, ఏపీఎం (APM), సీసీలు ఏకపక్షంగా వ్యవహరించారని స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సమాచారం లేని ఎంపిక:**
జీవనజ్యోతి వీఓఏ పరిధిలో మొత్తం 30 సంఘాలు ఉండగా, కేవలం తమకు అనుకూలమైన 7 సంఘాలకు మాత్రమే సమాచారం ఇచ్చి, మిగిలిన 23 సంఘాలకు కనీస సమాచారం ఇవ్వలేదని సభ్యుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియామక ప్రక్రియను మండల సమైక్య కార్యాలయంలో పారదర్శకంగా నిర్వహించాల్సింది పోయి, ఈనెల 9న ఒక సభ్యుని ఇంట్లోనే రహస్యంగా నామమాత్రపు పరీక్ష నిర్వహించి ఎంపికను ముగించేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి ఏపీఎం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ పద్ధతిలో జరిగిన ఈ నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. సెర్ఫ్ , డీఆర్డీఏ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పారదర్శకంగా తిరిగి ఎన్నిక నిర్వహించాలని కోరుతున్నారు. అర్హులైన వారందరికీ అవకాశం కల్పించని పక్షంలో అక్రమ పద్ధతిలో ఎంపిక చేసిన సిసి, ఏపిఎం పై జిల్లా ఉన్నతాధికారుల కు ఫిర్యాదు సైతం చేయనున్నట్లు పలువురు ఎస్ హెచ్ జీ సభ్యురాళ్ళు తెలియజేశారు.






# కేసుకి కిక్ బ్యాక్!

**కేసు పరిష్కారం పేరుతో మద్యం, డబ్బుల వసూళ్లు**
**బాధితులను బెదిరింపులకు గురిచేసిన ఎస్ఐ నాగభూషణం**
**ఫిర్యాదు చేసిన వారినే ఇబ్బందులకు గురి చేసిన ఆరోపణలు**
**ఉన్నతాధికారుల ఆదేశాలతో హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్**
**డిసిపి నివేదిక అనంతరం కఠిన చర్యలకు రంగం సిద్ధం**

హైదరాబాద్, ఏప్రిల్ 12;
రంగారెడ్డి జిల్లా మీర్పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగభూషణం అవినీతి వ్యవహారం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖలో కలకలం రేగింది. ప్రజలకు న్యాయం చేయాల్సిన స్థాయిలో ఉన్న ఒక పోలీస్ అధికారి, కేసులను పరిష్కరించేందుకు బదులుగా బాధితులతోనే బేరసారాలు జరిపినట్లు ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే, మీర్పేట్ పరిధిలోని లెనిన్ నగర్‌కు చెందిన తిరుపతయ్య తన స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడికి న్యాయం చేయాల్సిన ఎస్ఐ నాగభూషణం, తన విధి నిర్వహణను పక్కన పెట్టి, కేసును ముందుకు తీసుకెళ్లాలంటే ముందుగా మద్యం బాటిల్లు పంపాలని, ఆ తర్వాత డబ్బులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే కాకుండా, డిమాండ్ చేసిన మేరకు ఇవ్వకపోతే కేసును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడం, ఫైల్‌ను పెండింగ్‌లో ఉంచడం, అవసరమైతే ఫిర్యాదు చేసిన వారినే తిరిగి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు బాధితులు పేర్కొన్నారు. దీంతో ఎస్ఐ ప్రవర్తనపై స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇంకా, మీర్పేట్ సీఐ శంకర్ నాయక్ పరిధిలోనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని, కొంతమంది పోలీసు సిబ్బంది కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తున్నారని బాధితులు ఆరోపించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో బాధితుడు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదును అత్యంత గంభీరంగా తీసుకున్న ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఎస్ఐ నాగభూషణంపై చర్యలు చేపట్టారు. ఆదివారం (ఏప్రిల్ 12, 2026) ఆయనను హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రాథమిక చర్య మాత్రమేనని, పూర్తి దర్యాప్తు అనంతరం మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అదే సమయంలో, ఈ ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు శంషాబాద్ డిసిపి రాజేష్‌కు బాధ్యతలు అప్పగించారు. రెండు రోజులలో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీచేయగా, కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని సూచించారు. డిసిపి నివేదిక అందిన అనంతరం, ఎస్ఐ నాగభూషణంపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. అవసరమైతే సస్పెన్షన్‌తో పాటు మరిన్ని శిక్షలు విధించే అవకాశముందని తెలుస్తోంది. ఈ ఘటనతో పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే ఇలాంటి అవినీతి చర్యలకు పాల్పడితే, బాధితులు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొత్తానికి, మీర్పేట్ ఎస్ఐ వ్యవహారం పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనపై మరోసారి చర్చకు దారితీసింది. ఉన్నతాధికారులు ఈ ఘటనను ఎంత కఠినంగా తీసుకుని చర్యలు చేపడతారో చూడాలి.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో రెజోమెడికాన్

# విజయపరంపర




హనుమకొండ ఏప్రిల్ 12
ప్రజా కలం ప్రతినిధి
హన్మకొండ ఇంటర్మీడియట్ లో విడుదల చేసిన ఇంటర్ మొదటి,రెండవ సంవత్సర ఫలితాల్లో హన్మకొండలోని రెజోమెడికాన్ విద్యాసంస్థలలో ఇంటర్ మొదటి సంవత్సరంకు చెందిన గుమ్మడవెల్లి మహతి (2638104271) 438/440, బంక వైష్ణవి (2638103992) 437/440,సఫియా కౌసర్ 437/440,ధరావత్(2638104782) లక్ష్మీ ప్రసన్న (2638104358)437/440,అక్షయ (2638104482) 436/440, అనుమాండ్ల అశ్విత (2638103248) 436/440, దుడుకూరి సుస్వర (2638102683) 436/440 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్స్ సొంతం చేసుకున్నారు.రెండవ సంవత్సర విభాగంలో గండ్ర శ్రీజ (2638201532) 991,సుఫయా తబస్సుమ్ (2638206467) 989,చవర్తి శ్రీనిధి(2638204765) 987,అజ్మతున్నీసా (2638205649),దుబ్యాల సంజన (2638204219) 987 మార్కులు సాధించారు. BiPC మొదటి సంవత్సరం విభాగంలో స్టేట్ రెండవ ర్యాంకు 438/440 మార్కులతో పాటు 22 మంది విద్యార్థులు 430 మార్కులు పైన,89 మంది విద్యార్థులు 400 మార్కులు పైన అలాగే దీఖాజ రెండవ సంవత్సరం విభాగంలో 11 మంది విద్యార్థులు 980 మార్కులు పైన సాధించారని చైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి ఆనందం వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రెజోమెడికాన్ మేనేజింగ్ డైరెక్టర్ దీప్తిరావు మాట్లాడుతూ తమ విద్యార్థులు, స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఎంతో క్లిష్టమైన జాతీయ స్థాయి నీట్ పోటీపరీక్షల్లో చాలా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ AIIMS మరియు JIPMER లాంటి ఎంతో ప్రతిష్టాత్మక కళాశాలల్లో మరియు దేశవ్యాప్తముగా ఇతర మెడికల్ కళాశాలల్లో మెడికల్ సీట్లు సాధించడంతోపాటు ఇంటర్మీడియట్ విద్య ఫలితాల్లోను రాష్ట్రస్థాయి మార్కులు కైవసం చేసుకోవడం తమ విద్యాసంస్థకు గర్వకారణం అని చెప్పారు.ఇదే స్ఫూర్తితో తమ విద్యార్థులు రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన నీట్ మరియు TSEAPCET ఇంకా ఇతర పోటీ పరీక్షలలో అత్యంత విలువైన టాప్ ర్యాంక్స్ సాధించాలని ఆకాంక్షించారు.నేటి అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్,దీప్తిరావు, డైరెక్టర్స్,లెక్కల మహేందర్రెడ్డి,ప్రిన్సిపల్ మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## నిర్మల్‌లో 'జెసిఐ స్ఫూర్తి' ఆవిర్భావం

### యువతకు నాయకత్వ దిశగా నూతన శకం

నిర్మల్, ఏప్రిల్ 12( ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

యువతలో దాగి ఉన్న నాయకత్వ పటిమను వెలికితీస్తూ, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసే అంతర్జాతీయ సంస్థ జెసిఐ, నిర్మల్ పట్టణంలో తన నూతన విభాగాన్ని ప్రారంభించింది, "జెసిఐ నిర్మల్ స్ఫూర్తి" పేరుతో ఏర్పాటు చేసిన ఈ విభాగం ప్రారంభోత్సవ వేడుక స్థానిక హోటల్ మారుతి ఇన్‌లో అత్యంత వైభవంగా జరిగింది,

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి పాల్గొని మాట్లాడుతూ.. యువత సమాజాన్ని మార్చే శక్తిగా ఎదగాలని, నాయకత్వం అంటే కేవలం హోదా కాదు, అదొక గొప్ప బాధ్యత అని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో జెసి వాడేకర్ లక్ష్మణ్ నిర్మల్ స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు, ఆయనతో పాటు కార్యదర్శిగా విశ్వశ్రీ, కోశాధికారిగా అనిల్ దూగ్గే, ఇతర కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు, జోన్ అధ్యక్షులు గౌతమ్ కుమార్ జైన్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు,?విశేషంగా, జాతీయ శిక్షకులు సాయి కిరణ్ బంటు సభ్యులకు సమర్థవంతమైన పాలనా విధానాలు, సమూహ నిర్వహణ మరియు వాక్చాతుర్యంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు, రాబోయే కాలంలో ఈ సంస్థ ద్వారా రక్తదాన శిబిరాలు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు ప్రకటించారు,ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## బోంద్రేట్ గ్రామంలో వికసించిన అరుదైన బ్రహ్మ కమలం: భక్తుల సందడి

తానూర్, ఏప్రిల్ 12 ( ప్రజా కలం జిల్లా ప్రతినిధి): మండలంలోని బోంద్రేట్ గ్రామంలో ఒక అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది, శనివారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన సొంఖేడ్ సాహెబ్రావు పాటిల్ నివాసంలో అరుదైన 'బ్రహ్మ కమలం'



పూవు వికసించింది, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ అద్భుత ఘట్టాన్ని చూసి కుటుంబ సభ్యులు పరవశించిపోయారు, ఈ సందర్భంగా వారు పూల మొక్కకు ప్రత్యేక పూజలు మరియు భజనలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు, ఈ అరుదైన విశేషాన్ని వీక్షించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

### ఇవే మనమిచ్చే వనజీవి రామయ్య కి నిజమేనా నివాళులు.

ఖమ్మం ఏప్రిల్ 12( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని ఆదివారం పద్మశ్రీ వనజీవి రామయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఫ్రీడమ్ పార్క్ 53వ డివిజన్ లో డా.కడవెండి వేణుగోపాల్ ప్రముఖ సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటడం జరిగినది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాలుష్యం లేని వాతావరణంగా చేయాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు బొడ్ల నారాయణ రావు , పెద్దినేని కృష్ణమూర్తి , ఎర్రగుంట మధుసూదన్ రావు , మాధవరపు సీతారామచంద్రమూర్తి , ఎడ్ల నాగేశ్వరరావు , ఆర్ జె వెంకటేశ్వర్లు , కంది నాగాచారి , కోట రామకృష్ణ మరియు చిన్నారులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు వేయడం జరిగినది .



# సామినేని హిమవంతరావు నిబద్ధత

## నిజాయితీ కలిగిన ఆదర్శ మూర్తి.

## వారి ఆశయాలను, ఆలోచనలు ముందుకు తీసుకెళదాం

## రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.



ఖమ్మం ఏప్రిల్ 12(ప్రజా కలం న్యూస్ ) పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు సామినేని హిమంతరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు . పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులు గర్వంగా తలెత్తుకొని తిరిగేలా చేసిన గొప్ప నాయకుడు .

సామినేని హిమవంతరావు పిఆర్టియ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు . పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు సామినేని హిమవంత రావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .

ముందుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా శాఖ అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సామినేని హిమవంత రావు తో గత నాలుగు దశాబ్దాల కాలంలో వారితో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు . సామినేని హిమవంత రావు నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దమని ఈనాటి తరం వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉందని పేర్కొన్నారు . నల్గొండ- ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘాన్ని స్థాపించి రాష్ట్రం లోని ఉపాధ్యాయ సంక్షేమానికి విద్యారంగ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని శాసనమండలిలో తొలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసి ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలు , ప్రయోజనాలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు .

వారి జీవితం మనందరికీ ఆదర్శమని సంఘస్థాపన నుండి పిఆర్టియు ఎదుగుదలకు అభివృద్ధికి ఎంతో కృషి చేసారని వారి కృషి ఫలితంగానే క్రమశిక్షణ విలువలతో కూడిన పెద్ద ఉపాధ్యాయ సంఘం గా పిఆర్టియు ఎదిగిందని పేర్కొన్నారు . రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నడిబొడ్డున ఇంత పెద్ద సంఘ కార్యాలయాన్ని నిర్మించుకున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా కుటుంబ సభ్యులందరికీ రాష్ట్ర శాఖ పక్షాన పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నామని సంఘ కార్యాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేసిన సామినేని హిమవంతరావు కుమారులు రమేష్ కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ , ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , నగర మేయర్ నీరజ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ,హిమవంత రావు , సమకాలీకులు ఉపాధ్యాయ మాస పత్రిక మాజీ ఎడిటర్ కొల్లు మధు సూదన్ రావు , కాంగ్రెస్ నాయకులు పువ్వాల్ల దుర్గా ప్రసాద్ , హిమవంత రావు , కుమారుదు రమేష్ , పిఆర్టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు , మాజీ జిల్లా అధ్యక్షులు పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు , ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నర్సయ్య , పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు , ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాదరావు , మహబూబాబాద్ నల్గొండ , సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు , రాష్ట్ర , జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు , వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , కార్యకర్తలు హిమవంత రావు కుటుంబ సభ్యులు , బందు మిత్రులు పాల్గొన్నారు .

# బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి

## హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం

## సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ -- ప్రజారోగ్య రంగంలో మైలురాయి.



ఖమ్మం, ఏప్రిల్ 12 ( ప్రజా కలం న్యూస్ )

మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే "జిల్లా ఫస్ట్"గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి. హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14–15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. "నివారణ చికిత్స కంటే మిన్న" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హైదరాబాదులో భారతరత్నం పురస్కారం.

పాలేరు ఏప్రిల్ 12( ప్రజా కలంన్యూస్)

నేలకొండపల్లి మండలం పరిధిలోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం నాడు హైదరాబాదులోని చిక్కడపల్లిలో గల త్యాగరాయ గాన సభలో కళా వెంకట దీక్షితులు వేదిక మీద భారతరత్నం పురస్కారం ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్ ఇంటర్నేషనల్ సంస్థ అందజేసింది. ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందుకున్నారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క అసాధారణ ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం సంస్థ సభ్యులు, ప్రముఖులు గుగ్గిళ్ళ దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని సన్మానం జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు తనకు 74 అవార్డులు వచ్చాయని, 136 కోట్ల సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలనచిత్ర దర్శకులు ఆకుల రమేష్ రాజా, అభినందన,తెలంగాణ రాష్ట్ర సాక్ష్యం ఉపాధ్యక్షులు డి సుభాష్ గుప్తా, బహుముఖ కళాకారులు నాదమునుల రామారావు,



మురళీకృష్ణ, ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ ప్రణయ్ కుమార్, ఆర్ స్నేహారెడ్డి, పుట్ట దీపికరుమ, గోపు శోభ, రిటైర్మెంట్ ఎంఈఓ దుర్గం రాజేశం గౌడ్, దుర్గాభవాని, కామరాజు రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి ప్రభంజనం




హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ నక్కలగుట్టలో ఇంటర్మీడియట్ మార్చి-2026 ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వైబ్రంట్ జూనియర్ కాలేజి చైర్మన్ సిరంగి శ్రీనివాస్,డైరెక్టర్ సిహెచ్ రాజేందర్రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజి డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రంట్ అకాడమిని వరంగల్లో స్థాపించడం జరిగిందని తెలియజేస్తూ ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి-2026 ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని,ఇలాంటి ఫలితాలు మొదటి బ్యాచ్లోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. వైబ్రంట్ అకాడమి మొదటి నుండి జేఇఇ మేయిన్స్,అడ్వాన్స్,నీట్ మరియు ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమమైనటు వంటి శిక్షణను వరంగల్ లో అందించడం జరుగుతుందని వారు తెలియ జేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడిమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన అణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలోనే అత్యధికమైన ప్రథమ ఫలితాలు ఇంటర్మిడియట్ సాధించడం జరిగిందని తెలిపారు. అనంతరం... ఎమ్.వి.ని.మొదటి సంవత్సరం లో అల్లపురం రిషీకీర్తణ్-2638101464 (468/470) మాలోతు వెన్నెల- 2638103728(468/470)కంచర్ల పౌర్ణమి -2638104410 (468/470), బై.పి.సి.లో గుగులోతు అరుందతి - 2638107141(437/440) బానోతు అక్షయ - 2638107463 (437/440) పెరుక యోగిత - 2638107433 (436/440) వీరితో పాటుగా మొదటి సంవత్సరం ఎమ్.పి.సి.లో 48 మంది విద్యార్థులు 460/470 మార్కులకు పైగా,బై.పి.సి.లో 17 మంది విద్యార్థులు 430/440 మార్కులకు పైగా సాధించారు మరియు రెండవ సంవత్సరం ఎమ్.పి.సి.లో కందికొండ రంజిత్కుమార్-2638204794 (993/1000) పోషాల శ్రీమహర్ష - 2638204171 (992/1000) ముసుకు సోనుప్రియ-2638206204 (991/1000) గోనే జాహ్నవి 2638204800 (991/1000) మరియు బై.పి.సి.లో అజ్మీర హర్షిత-2638205749 (982/1000) కునుసోతు సాయి-2638204731 (981/1000) వీరితో పాటుగా రెండవ సంవత్సరంలో 14 మంది విద్యార్థులు 985/1000 పైగా సాధించిన విద్యార్థులను అభినందించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, యోగా మరియు వోటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైనతీసుకోవడం వలనే ఈ ఫలితాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడామి ప్రిన్సిపాల్ టి.శేషుకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి.రఘుపతి,కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి,అధ్యాపక బృందం మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


"మళ్ళీ అదే సంచలనం, అదే ప్రభంజనం
ఇది వైబ్రెంట్ విద్యార్థులకే సాధ్యం "

MPC IPE Inter 2026 Result

468 MARKS 470 MALOTH VENNELA HT - 2638103728
468 MARKS 470 KANCHERLA POURNAMI HT - 2638104410
468 MARKS 470 RISHI KEERTHAN HT - 2638101464

BIPC IPE Inter 2026 Result

437 MARKS 440 GUGULOTH ARUNDHATHI HT - 2638107141
437 MARKS 440 BANOTH AKSHAYA HT - 2638107463
436 MARKS 440 ERAKA YOGITHA HT - 2638107433

MPC IPE Inter 2026 Result

993 MARKS 1000 K RANJITHKUMAR HT - 2638204794
992 MARKS 1000 P SRI MAHARSHA HT - 2638206821
991 MARKS 1000 M SONY PRIYA HT - 2638206204
991 MARKS 1000 G JAHNAVI HT - 2638204800

BIPC IPE Inter 2026 Result

982 MARKS 1000 AJMEERA HARSHIKA HT - 2638205749
981 MARKS 1000 KUNUSOTH SAI HT - 2638204731
977 MARKS 1000 BHUKYA VINAYAK HT - 2638201343

"KOTA" RAJASTHAN
VIBRANT ACADEMY Believe in Excellence (India) Pvt. Ltd.
AN EXCLUSIVE INSTITUTE FOR IIT-JEE & NEET PREPARATION
Central Office, Opp : NPDCL, Hanumakonda
+91-9963017799
warangal@vibrantacademy.com


## తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో

# షైన్ ప్రభంజనం

హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరం యం.పి.సి మరియు బై.పి.సి లలో మొదటి ర్యాంకు సాదించి కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను అందజేయడం




జరిగిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్,డైరెక్టర్లు మూగుల రమ,ఆరూరి కవిత ఐఐటి కో-ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్ లుసంయుక్తంగా తెలియజేశారు. ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్ర స్థాయిలో యం.పి.సి మొదటి సంవత్సరంలో బి.లిఖిత రెడ్డి 468 (2638101411),ఎ. శైలజ -(2638101370),ఓ. అర్చన -467 (2638104726),డి.దీక్ష నందిని -467 అక్షిత -467 (2638103725), జె. కావ్య -467 (2638105613),830 (2638105881), యం.మరియు బై.పి.సి మొదటి సంవత్సరంలో కె. వైష్ణవి -437 విద్యార్థులకు 466 మార్కులు (2638107407),జి.హర్షిణి - 433 (2638106109),ముగు 38102556), పి.ఆసిని,కీర్తన-436విద్యార్థులకు,431 మార్కులు యం.పి.సి రెండవ సంవత్సరంలో యం.దీక్షత -995(2638203658),కె.నిశాంత్ - 995 (2638205545),యం.తేజస్వీ - 994 (2638202938),పి.శ్రీ సౌమ్య - 991 (2638202141),సి.హెచ్.విజయ్ కుమార్991 (2638206091),ఆర్. అక్షయ 990 (2638201395),బై.పి.సి రెండవ సంవత్సరంలో సి.హెచ్.992 (263820 5383), యం.డి.అఖిబ్ అలీ 989 (2638202285), యం.డి. సాదుద్దీన్ -987 (2638202295) సాధించిన విద్యార్థులను అభినందించారు. వీరితో పాటుగా రెండవ సం॥లో యం.పి.సిలో 980 మాక్కులకు పైగా 25 మంది విద్యార్థులు, బై.పి.సి.లో 970 కి పైగా 20 మంది విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరం యం.పి.సి లో 460కి పైగా మార్కులు 45 మందికి పైగా మరియు 15 మందికి పైగా విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో షైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్,పి.శ్రీనివాస్, జి.ప్రశాంత్,అధ్యాపక బృంధం విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆర్డిఎఫ్ కళాశాలకు రాష్ట్రస్థాయి ర్యాంకు

## - ప్రథమ సంవత్సరంలో ద్వితీయ, రెండవ సంవత్సరంలో 6వ ర్యాంకు



వరంగల్/పర్వతగిరి, ఏప్రిల్ 12, ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్-వనితా అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో కీర్తి పతాకం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరంలో రాష్ట్రంలో అగ్రస్థానం సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 6వ ర్యాంకును దక్కించుకుని విశేష గుర్తింపు పొందారు. ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో ఎంపీసీ గ్రూప్కు చెందిన మామిడాల అంకిత 468/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించింది. అదే గ్రూప్లో జనగాం తేజశ్రీ, దొడ్డ శ్రావణి తలా 464 మార్కులు సాధించి మెరుగైన ప్రతిభ కనబరిచారు. బైపీసీ గ్రూప్లో ఎలికట్టె సింధూజ 430/440, పోతురాజు సుస్మిత 423, ఐ.జోషిత 422 మార్కులతో ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్కు చెందిన బి.నాగేశ్వరి 992 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించింది. ఎం. అక్షర 982, బి. శృతి 981 మార్కులు సాధించగా, బైపీసీ గ్రూప్లో ఓ. వెన్నెల 981, బి.ఐషుప్రియ 968, బి.సంధ్య 967 మార్కులు సాధించారు. ఒకేషనల్ విభాగంలో కూడా విద్యార్థులు విశేష ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంఎల్టి గ్రూప్లో పి. యశస్విని 480/500 మార్కులతో మొదటి స్థానం, ఎం. శ్రావణి 453తో రెండవ స్థానం, ఎన్. అస్మిత 441తో మూడవ స్థానం సాధించారు. ఎంపిహెచ్డబ్ల్యూ గ్రూప్లో బి. ధీక్షిత 476 మార్కులతో మొదటి స్థానం, జి. గౌతమి 451 రెండవ స్థానం, జి. ప్రియాంక 447 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో ఎంఎల్టి గ్రూప్లో కె. సౌమ్యశ్రీ 947/1000 మార్కులతో ప్రథమ స్థానం, ఎ. సహస్ర 886తో ద్వితీయ స్థానం, ఎం.రోజా 862 మార్కులతో మూడవ స్థానం సాధించారు. ఎంపిహెచ్డబ్ల్యూ గ్రూప్లో బి. విజయ 961 మార్కులతో ప్రథమ స్థానం, ఎం. రాధిక 935తో ద్వితీయ స్థానం, పి. అశ్విత 920 మార్కులతో తృతీయ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జనార్ధన్, ఎ.హెచ్. ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సతీష్, అధ్యాపక బృందం జయ శంకర్, శ్రీధర్, మహేశ్వర్, సంతోష్, సైదులు, దంజ్య, గుంషావళి, ప్రవీణ్, మహేష్, శ్రీలత, ధనలక్ష్మి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# న్యూ శాయంపేట ను సుందరంగా తీర్చిదిద్దుతా

## - డివిజన్లో 16 కోట్లకు పైగా అభివృద్ధి పనులు - మేయర్,కార్పొరేటర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయినాయిని

హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ న్యూ శాయంపేట ను సుందరంగా తీర్చిదిద్దానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రెడ్డి అన్నారు.ఆదివారం 31వ డివిజన్లో మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ మామిండ్ల రాజులతో శంకుస్థాపన చేశారు.న్యూ శాయంపేట చౌరస్తా కూడలికి సమీపాన ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయానికి రోడ్డు మరియు డ్రైనేజీ, శాయంపేట గ్రామంలోని కొన్ని కాలనీలకు సంబంధించి రడ్డు పనులకు 85 లక్షల తో శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుత, 31వ డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉన్నామని,ప్రతి గల్లీకి రోడ్డు మరియు డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయని, పట్టణ వాతావరణానికి అనుసంధానం చేసే విధంగా ఈ గ్రామ అభివృద్ధికి అడుగులు వేగవంతంగా వేస్తున్నామని తెలిపారు. సుమారు 16 కోట్ల రూపాయలు 31వ డివిజన్కు ఖర్చు పెట్టామని ఆయన చెప్పారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మరియు ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పనితీరు 31 డివిజన్కు ఎంతో అభివృద్ధికి కారణమైందని తెలిపారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ



పనులు కూడా వేగవంతంగా జరుపుతున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ,31వ డివిజన్లో ఏ సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కరించే దిశగా గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి దిశగా వెళ్తున్నామని,31 డివిజన్ అభివృద్ధికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని అన్నారు.

# రామన్నపేటలో రామాయణ సందడి

## - రావణాసురుడిగా శ్రీనివాస్ అదరగొట్టిన నటన



రామాయణ సన్నివేశంలో రావణుడు, సూర్పనక.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి) :

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రాచీన భారతీయ నాటక సంప్రదాయానికి మరోసారి జీవం పోసే విధంగా మూడు రోజుల పాటు రామాయణ నాటక ప్రదర్శనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఏప్రిల్ 9 నుంచి 11, వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా మహా భారత కళాకారుల బృందం ఈ నాటకాన్ని ప్రదర్శించింది. మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రదర్శనలు గ్రామ ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా రావణాసురుడి వేషధారణలో ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్ చేసిన నటన అదరగొట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన పాత్రాభినయం ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. ఈ ప్రదర్శన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే చందుర్తి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, రాష్ట్ర కళాకారుల అధ్యక్షుడు బోళ్ళ కొమురయ్య, రాష్ట్ర కళాకారుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్, ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ల పోశెట్టి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఇతర జిల్లాలు, గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ కళాకారులు, ప్రేక్షకులు ఈ నాటకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సంప్రదాయ కళలను సంరక్షించడంలో కళాకారులకు అందరూ తోడ్పాటు అందించాలని, ఈ కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అభిప్రాయపడ్డారు.

# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

## - యువత ఆయన అడుగుజాడలలో నడవాలి

## - సర్పంచ్ మచ్చల కృష్ణ



గజ్వేల్ నియోజకవర్గం: 12 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని బైలంపూర్ గ్రామ సర్పంచ్ మచ్చల కృష్ణ తన వంతు సహకారంగా డా. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భారీ విరాళాన్ని ప్రకటించారు. ఆదివారం నాడు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సర్పంచ్‌ను కలిసి, మచ్చల కృష్ణ మాతృమూర్తి గ్రామం అనంతరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మచ్చల కృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, విగ్రహ ప్రతిష్ట కోసం రూ. 50,000 (యాభై వేల రూపాయలు) చందాను రాసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన విగ్రహాన్ని గ్రామంలో ప్రతిష్టించడం శుభపరిణామమని సర్పంచ్ పేర్కొన్నారు. యువత ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

గజ్వేల్: 12 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం నాడు వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యూ



గ్రూపులో సమీరా బేగం 986 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అలాగే ద్వితీయ సంవత్సరం పి హెచ్ టి గ్రూపులో మనోజ్ కుమార్ 964 మార్కులు, ఎం యల్ టి గ్రూపులో రుబీనా 959 మార్కులు, సి యస్ గ్రూపులో ప్రశాంత్ 939 మార్కులు, ఈ టి గ్రూపులో నవీన్ 923 మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనపరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పి హెచ్ టి గ్రూపులో ఆకాంక్ష 483 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అలాగే ప్రథమ సంవత్సరం ఎంయల్ టి గ్రూపులో అర్చన 481 మార్కులు, సి యస్ గ్రూపులో రుష్మిత 478 మార్కులు, ఎంపిహెచ్ డబ్ల్యూ గ్రూపులో అఖిల 459 మార్కులు, ఈ టి గ్రూపులో లక్ష్మి గణపతి 443 మార్కులు సాధించారు.



ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యారులను అభినందిస్తూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. కరస్పాండెంట్ అంబదాస్ అత్యదిక మార్కులు సాధించిన, పాస్ అయిన విద్యార్థులందరినీ అభినందించారు.

# సంగారెడ్డి బైపాస్ రోడ్ లో 5 చోట్ల జంక్షన్ లు ఏర్పాటు

## - జంక్షన్ లు ఆకర్షణీయంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దండి

## - ఐబి జంక్షన్, ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ సర్కిల్ జంక్షన్ లో పర్యటించి ఎచ్ఎండిఏ అధికారులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 12:(ప్రజాకలం):

సంగారెడ్డి పట్టణం లోని బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం అవుతున్నాయి. రూ. 13 కోట్లతో చేపడుతున్న ఈ బై పాస్ రోడ్ లో ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు చేయాలని ఎచ్ఎండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబి గెస్ట్ హౌస్ మొదలుకుని బసవేశ్వర చౌక్ వరకు ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు కానున్నాయి. ఎచ్ఎండిఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తా ను పరిశీలించారు. జంక్షన్ లు ఏవిధంగా ఏర్పాటు చేయాలి, జంక్షన్ ల లో సుందరీకరణ పనులు చేయాలని, జంక్షన్ ల ను ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని ఎచ్ఎండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచెలా జంక్షన్ ల డిజైన్ లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధుల ను ఆదేశించారు. జంక్షన్ లు ఏర్పాటు విషయం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు



ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎచ్ ఎం డీఏ అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ , ఎచ్ఎండిఏ ఇంజనీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మేరా యువ భారత్ కార్యక్రమానికి తారా కళాశాల విద్యార్థుల ఎంపిక







సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 12:( ప్రజా కలం):

హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో ఈనెల 12 మరియు 13 తేదీలలో నిర్వహించనున్న "మేరా యువ భారత్" కార్యక్రమానికి తారా కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యువతను పరిపాలనలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా "బడ్జెట్ క్వెస్ట్" బడ్జెట్ కొషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించగా, దేశవ్యాప్తంగా 12 లక్షలకు పైగా యువత పాల్గొన్నారని, ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో నుండి చాలా కొద్ది మందిని మాత్రమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆన్లైన్ ద్వారా సంభాషణకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ ఎంపికలో భాగంగా తారా కళాశాలకు చెందిన సాధన్ సదాఫ్ (బి.ఏ. ప్రథమ సంవత్సరం) తనుజ్ గౌడ్ (బి.కాం ద్వితీయ సంవత్సరం) అఖిల (బి.కాం ప్రథమ సంవత్సరం) ఎంపిక య్యారని తెలిపారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 17 ప్రాంతాల్లో నిర్వహించబడుతుండగా, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో ఈనెల 12, 13 తేదీలలో జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 12వ తేదీ సాయంత్రం మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం, 13వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆన్లైన్ ద్వార ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం ఈ విద్యార్థులకు లభించిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రితో సంభాషించే ఈ అపూర్వ అవకాశం తమ కళాశాల విద్యార్థులకు లభించడం కళాశాలకు గర్వకారణమని డాక్టర్ ప్రవీణ అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యేపూరి శివానందం ఎన్నిక

## - అంగరంగ వైభవంగా సాగిన పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం

## - పటాన్ చెరు బస్టాండ్ చౌరస్తా లో మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వం లో వచ్చిన కార్యకర్తలు



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 12( ప్రజా కలం):

పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నిక ఆదివారం రోజు జరిగింది. ఈ సందర్భంగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ గా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు తరలివచ్చిన దామోదర్ రాజనర్సింహ. భారీ ర్యాలీలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కు గజ మాలలు వేసి, బాణాసంచా కాల్చి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. భారీ ర్యాలీలో కార్యకర్తలకు అభివాదం చేస్తూ ఉత్సాహం నింపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యేపూరి శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గానికి ప్రమాణ స్వీకారం అనంతరం ఘన సన్మాన నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. పఠాన్ చెరు నియోజకవర్గానికి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పటాన్ చెరు రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిందని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాట శ్రీనివాస్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అందరూ కలిసి మెలిసి పని చేయండి పటాన్ చెరు కాబోయే ఎమ్మెల్యే కాట శ్రీనివాసే. పేదవారికి ప్రామాణికమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడ్డది కార్యకర్తలే ఆలస్యం అయినా కాంగ్రెస్ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుం దన్నారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు సీఎం రేవంత్ కట్టుబడి ఉన్నారు. సంగారెడ్డి జిల్లాకి బిఎచ్ఈఎల్ , బీడిఎల్, ఓడిఎఫ్, ఐఐటి హైదరాబాద్ తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇందిరమ్మ మెదక్ ఎంపీగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐ ఐసి చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, పఠాన్ చెరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటాశ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో దామోదర్ ఇమ్మిగ్రేషన్ కన్సల్టేన్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ యూఎస్ వైటహౌజ్ సెక్రటరి కంకాళి మోసెస్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)



తుక్కుగూడలో దామోదర్ ఇమ్మిగ్రేషన్ కన్సుల్టేన్సీ కార్యాలయాన్ని మాజీ యూఎస్ వైటహౌజ్ సెక్రటరి కంకాళి మోసెస్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఇక్కడి నుండి విదేశాలలో ఉద్యోగం చేయాలి అనికునేవారికి చదువు కోసం విదేశాలకు వెళ్లే వారికి, వీసా, ఇంమ్మైగ్రేషన్ సర్వీస్, పాస్ పోర్ట్ సర్వీసెస్ సదుపాయాలు ఉంటాయని ఈ ప్రాంతంలోని విద్యార్థులు, నిరుద్యోగులు విదేశాలలో ఉద్యోగం చేయాలి అనుకునే వారికి సరి అయినా గైడెన్స్ ఇస్తామని చైర్మన్ దామోదర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సిరిగిరిపూర్ మాజీ సర్పంచ్ కాసుల సురేష్, మొహబ్బాత్నగర్ మాజీ సర్పంచ్ శ్రీరాములు, తుమ్మలూర్ మాజీ వార్డుమెంబెర్ రఘువీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యలను పరిష్కరించాలని వేం నరేందర్ రెడ్డికి వినతి



కూకట్ పల్లి, ఏప్రిల్ 12, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గం వసంత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సమస్యలను పరిష్కరించాలని రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేం నరేందర్ రెడ్డి ని పలువురు కాలనీ నాయకులు కలిసి విన్నవించారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో వసంత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్షులు, కమిటీ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీలలోని పలు సమస్యలను నాయకులు ఆయన ముందు ఏకరువు పెట్టారు. కాలనీలోని పలు సర్వే నెంబర్లలో నిర్మాణానికి సంబంధించిన అనుమతులు నిలిచిపోవడంతో పాటు కాలనీ లలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన కాలనీల కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వసంత్ నగర్ కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాసరావు, సి బి సి ఐ డి కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ అధ్యక్షులు హనుమంతరావు, నాయకులు కిలారు శ్రీనివాస బాబు, అనిల్ వర్మ, సాంబశివ రావు, హరి బాబు, నాని, సాయిరాం, వెంకట్ రావు, ప్రసాద్, రాజు గారు, కొఠారి వెంకట్, వాసు, నరసింహ రావు, గూడూరు సాంబశివరావు పలు కాలనీల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని వర్షిత కు ఘన సన్మానం



గజ్వేల్ :12 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ లో ఉదయ్, థెరీసా దంపతుల కుమార్తె వర్షిత గీతాంజలి కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 980/ 1000 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణురాలు అయిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపిన వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్, బి ఆర్ ఎస్ పార్టీ రెండవ వార్డ్ అధ్యక్షులు తాళ్ల నరేష్ గౌడ్. అనంతరం వారు మాట్లాడుతూ వర్షిత అభినందనలు తెలిపి రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రాంసాగర్‌లో భక్తి పారవశ్యం

## - ఘనంగా రాములోరి రథ ఊరేగింపు

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 12. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో శ్రీ సీతారాముల రథోత్సవం ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ



ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయం నుంచి ప్రారంభమైన రథోత్సవ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువకులు, చిన్నారులు ఆటపాటలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సాహంగా రథాన్ని లాగుతూ ఊరేగింపును విజయవంతం చేశారు. గ్రామ వీధులన్నీ భక్తి వాతావరణంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఏడాది జరిగే ఈ రథోత్సవం గ్రామ ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ భక్త బృందం, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మంతూర్‌కు కొత్త రూపు

- సీసీ రోడ్డు పనులు మొదలు...



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 12. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని మంతూర్ గ్రామ ముదిరాజ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పర్వేజ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వేజ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధి పనులు కొనసాగిస్తానని తెలిపారు. గ్రామంలో ఇంకా అనేక పనులు ఉన్నాయని, ప్రజల సహకారంతో ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని అన్నారు. వజ్రమ్మ ఇంటి నుండి ఎల్లమ్మ చింత వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బంధారం సంతోష్, పాలకవర్గ సభ్యులు గంగి నర్సిములు, పడిగే రవీందర్, శివకుమార్, తోడేంగల వజ్రమ్మ, జోడు మౌనిక, దయ్యాల పోచయ్య, కో–ఆప్షన్ సభ్యులు పెద్ద ఎల్లయ్య, గ్రామ పెద్దలు దండు శ్రీను, పెద్ద మల్లయ్య, దండు చంద్రం, పడిగే కృష్ణ, మన్నే చిరంజీవి, పడిగే కుమార్, పడిగే మల్లేశం, దండు మహేందర్, ఒలప్ లక్ష్మణ్, పాషా, ఖలీల్, వాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా లో గుడివాడకు చెందిన టేకి దారుణ హత్య

చండీఘడ్ : హర్యానలో గుడివాడకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బండ్ల రుషికేష్ (27) దారుణ హత్యకు గురయ్యాడు. రుషి పంచకుల వేది టెక్నాలజీస్ కంపెనీ లో 10రోజుల క్రితం ఉద్యోగంలో చేరాడు. కంపెనీ రూమ్ లో రక్తపు మడుగులో పడి ఉన్న రుషిని తోటి ఉద్యోగులు గమనించారు. బేతవోలులో ఉన్న కుటుంబ సభ్యులకు రుషి మరణ వార్తను గుడివాడ 1టౌన్ పోలీసులు తెలియచేసారు. దాంతో మృతుడి కుటుంబ సభ్యులు హుటా హుటిన హర్యానా బయలుదేరారు.

## కొండవీడు కోటలో ప్రేమజంట ఆత్మహత్య

చిలకలూరిపేట : యడ్లపాడు మండలం కొండవీడు కోట పరిధిలో అత్యంత విషాదకర ఘటన చోటు చేసుకుంది. ప్రేమించిన యువతికి వేరే వ్యక్తితో వివాహం జరగడం, విడిపోయి ఉండలేమన్న బాధతో ఇద్దరు ప్రేమికులు పురుగుమందు తాగి ప్రాణాలు తీసుకున్నారు.

పోలీసులు అందించిన వివరాల ప్రకారం..

గుంటూరు స్వర్ణభారత్ నగర్కు చెందిన రసిక మనికంఠ రాజు (20), అంకమ్మ నగర్కు చెందిన ఓ యువతి ప్రేమలో పడ్డారు. గత రెండేళ్లుగా వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో యువతికి ఇటీవల మరో వ్యక్తితో పెళ్లి జరిగింది. వివాహం తర్వాత మనస్తాపానికి గురై భర్తతో ఉండలేనని చెప్పి యువతి గుంటూరుకు తిరిగి వచ్చేసింది. ఈ నెల 7వ తేదీనకొండవీడు కోటకు మనికంఠ రాజు, సదరు యువతి వెళ్లారు. అక్కడ వారు 'స్పైకర్' పురుగుమందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మనికంఠ రాజు 8వ తేదీ సాయంత్రం మృతి చెందాడు. పరిస్థితి విషమించి 9వ తేదీన యువతి మరణించింది. కొండవీడు కోట వంటి పర్యాటక ప్రాంతంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతుల ఇద్దరి తల్లులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీరా లో ఎమ్మెల్యే తలసాని పర్యటన

సికింద్రాబాద్ : బస్తీ వాసుల అభీష్టం మేరకే కమిటీ హాల్ నిర్మాణం చేపడతామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. శుక్రవారం రాంగోపాల్ పేట డివిజన్ లోని జీరా బస్తీ, కాలనీలలో అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా జీరా గార్డెన్ సమీపంలో గల ఖాళీ స్థలాన్ని కమిటీ హాల్ నిర్మాణం కోసం పరిశీలించారు. బస్తీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 19 లక్షల రూపాయల వ్యయంతో కమిటీ హాల్ ను జీ ప్లస్ ఒన్ విధానంలో నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం జీరా బస్తీలో ని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. వర్షాకాలంలో ఆలయం కురుస్తుందని, మరమ్మతులు చేపించాలని స్థానికులు ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఆయన వెంటనే ఆలయ మరమ్మతుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం బస్తీలోని అధ్వాన్నంగా ఉన్న టాయిలెట్ లను పరిశీలించారు. తాము ఉపయోగించలేని పరిస్థితి లో ఉన్నాయని, నూతన టాయిలెట్స్ నిర్మించాలని కోరగా, వెంటనే నూతన టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి గార్డెన్ కు చేరుకొని పరిశీలించారు. గార్డెన్ ను పచ్చదనంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. గార్డెన్ లోని పోచమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు. అనంతరం బాలాజీ జీరా బస్తీలో పర్యటించగా, ఒక నీటిట్యాంక్ నిర్మించాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యే ను కోరారు. ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. స్థానిక కమిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని, నూతన భవనం నిర్మించాలని కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతోనే జీరా ప్రాంతంలో పర్యటిస్తున్నట్లు స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివరించారు.

## రాష్ డ్రైవింగ్‌తో ఇసుక ట్రాక్టర్ల రోతన

వికారాబాద్ : తాండూరు పట్టణంలోని వార్డు నెంబర్ 17 పరిధిలోని పాత తాండూరు గడీ ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్ల రాష్ డ్రైవింగ్‌పై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ వందల సంఖ్యలో వెళ్లే ఇసుక ట్రాక్టర్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్లు అధిక వేగంతో వెళ్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డుపై నడవడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కాలనీవాసులు రోడ్డుపై స్తంభాలు, మొద్దులు పేర్చి నిరసన వ్యక్తం చేశారు. ఇసుక ట్రాక్టర్ల కారణంగా ఎగిసే దుమ్ము, ధూళి ఇళ్లలోకి చేరుతుండటంతో ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతు న్నారని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేవలం రెండు ట్రాక్టర్లకు మాత్రమేఅనుమతి ఇచ్చినప్పటికీ, ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఒక్కో ట్రాక్టర్ పదుల సంఖ్యలో ట్రిప్పులు చేస్తున్నాయని కాలనీవాసులు ఆరోపించారు. ఇది పూర్తిగా అక్రమ రవాణా అని విమర్శించారు. రోజూ ఇక్కడి నుంచి వెళ్లే ట్రాక్టర్ల సంఖ్య చూస్తే, రాష్ట్రంలోని అన్ని ఇందిరమ్మ ఇళ్లను నిర్మించవచ్చని స్థానికులు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీలో ఇసుక ట్రాక్టర్ల రాకపోకలను నియంత్రించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు సంతకాల సేకరణ చేపట్టి, తహసిల్దార్ మరియు పట్టణ పోలీసులకు వినతిపత్రం అందించేందుకు సిద్ధమవుతున్నారు.

# తండ్రి బాటలో తనయ

- తన మొదటి వేతనాన్ని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు అందజేత

- 25 సంవత్సరాలుగా రైతు ఆత్మహత్యల పై పని చేస్తున్న పులి రాజు - శభాష్ మనస్వి

గజ్వేల్:12 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి ) తండ్రి చేసే సామాజిక కార్యక్రమంలో తాను కూడా భాగస్వామి అవుతూ అందరితో శభాష్ అనిపించుకుంటుంది. ఇంజనీరింగ్ పూర్తి చేసి సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగం సాధించిన యువతి తన మొదటి నెల వేతనాన్ని ఆత్మహత్య చేసుకున్న 5 రైతు కుటుంబాలకు అందించి అందరి మన్ననలు పొందుతుంది మనస్వి. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన పులి రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు గత 26 సంవత్సరాలుగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలపై అధ్యయనం చేస్తూ ఆ కుటుంబాలకు దాతల సహకారంతో ఆర్థిక సహాయంతో పాటు పిల్లలకు విద్య అందించడానికి కృషి చేస్తున్నాడు. తండ్రి సామాజిక సేవను గమనిస్తూ వచ్చిన పులిరాజు కూతురు పులి మనస్వి ఇటీవల ఇంజనీరింగ్ పూర్తి చేసి యాక్సెంచరి సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించారు. ఈ నెల 10వ తేదీన మొదటి వేతనం పొందిన మనస్వి తనకు వచ్చిన డబ్బులు మొత్తం ఆత్మహత్య చేసుకున్న ఐదు రైతు కుటుంబాలకు అందజేశారు ఒక్కొక్కరికి ఐదువేల నగదు తో



పాటు ఒక చీరను అందించారు.

కుటుంబాల పేర్లు:

1. కుమ్మరి స్వామి భార్య రేణుక ఎల్కల్ గ్రామం,
2. చింతకింది అనూష గ్రామం వేలూరు మండలం వర్గల్
3. కొండి మానస గ్రామశీ ఏటిగడ్డ కిష్టాపూర్ కాలనీ,
4. తొర్రి రేణుక ఎల్కల్ గ్రామం
5. గుడిసె కల్యాణి జాలిగామ గ్రామం.

చిన్నతనంలోనే రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి పెద్ద మనసు చూపించిన మనస్విని పలువురు అభినందించారు.

### శాంతినగర్‌లో, పుల్కల్ లో

# సిలిండర్లు పేలుడు

- నలుగురికి తీవ్ర గాయాలు, భారీ ఆస్తి నష్టం

- సంగారెడ్డి జిల్లాలో వేరువేరు చోట్ల రెండు సిలెండర్లు పేలుడు

- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 12:( ప్రజా కలం): సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ ప్రమాదంలో సంగమేశ్, మల్లమ్మ, బిందు, చిన్న లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన చోటుచేసుకున్న వెంటనే స్థానికులు అప్రమత్తమై గాయపడిన వారిని అత్యవసరంగా సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగమేశ్వర్ భారత్ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు.. ఆయన ఇంట్లో ఎనిమిది కమర్షియల్, పది డొమేస్టిక్, సిలెండర్ లు లభించాయి వాటిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి...విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పేలుడు కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గాయాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాధితులను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం కేంద్రంలో సిలిండర్ పేలి రెండు పూరి గుడిసెలు దగ్ధమైనాయి భారీ ఆస్తి నష్టం జరిగింది. ఫైర్ ఇంజన్ వచ్చి మండల ఆర్పడం జరిగింది. బాధితులు అవుసలి పాండురంగం, అవుసలి లక్ష్మన్. జరిగిన సంఘటన గురించి సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ నేతలు బాధితులకు కొంత ఆర్థిక సాయాన్ని నిత్యం సరుకులను అందించి బిఆర్ఎస్ నేత మఠం బిక్షపతి వారికి భరోసా కల్పించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## అంతుపట్టని విజయ్ వ్యూహం



చెన్నై : తమిళనాడు రాజకీయాల్లో ఇప్పుడు కొత్త చర్చకు దారితీసిన పేరు దళపతి విజయ్ (సినీ నటుడిగా అపారమైన ప్రజాదరణ సంపాదించిన ఆయన, రాజకీయాల్లోకి అడుగుపెట్టి తనదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన తమిళగ వెట్రి కళగంపార్టీతో ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవడం రాష్ట్ర రాజకీయాలను ఆసక్తికరంగా మార్చింది. ఇటీవల ఆయన తీసుకున్న కీలక నిర్ణయం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. రాష్ట్రంలోని అన్ని 234 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించడం ద్వారా విజయ్ తన వ్యూహాన్ని స్పష్టంగా తెలియజేశారు. సాధారణంగా కొత్త పార్టీలు డీఎంకే లేదా అన్నాడీఎంకే వంటి ప్రధాన పార్టీలతో కూటమి కట్టడం ద్వారా తమ ఉనికిని చాటుకోవాలని చూస్తాయి. కానీ విజయ్ మాత్రం ఆ మార్గాన్ని ఎంచుకోకుండా స్వతంత్రంగా ముందుకు సాగుతున్నారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను విశ్లేషిస్తే కొన్ని ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై

యువత, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంత అసంతృప్తి పెరుగుతోందని సర్వేలు సూచిస్తున్నాయి. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న అన్నాడీఎంకే పట్ల కూడా తటస్థ ఓటర్లలో పూర్తి నమ్మకం కనిపించడం లేదు. ఈ రెండు పార్టీలపై ఉన్న అసంతృప్తిని ఒకే దిశగా మళ్లించాలనే లక్ష్యంతో విజయ్ తన వ్యూహాన్ని రూపొందించుకున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సర్వే అంచనాల ప్రకారం, టీవీకే పార్టీకి 18 నుండి 20 శాతం వరకు ఓటు షేర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది సాధారణంగా కొత్త పార్టీకి చాలా పెద్ద సాధనగా భావించవచ్చు. ఈ స్థాయిలో ఓట్లు వస్తే, నేరుగా అధికారంలోకి రావడం కష్టమైనా, ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిలో విజయ్ 'కింగ్ మేకర్'గా మారే అవకాశం ఉందని అంచనాలు వినిపిస్తున్నాయి. విజయ్ వ్యక్తిగత ఇమేజ్ కూడా ఆయనకు పెద్ద బలంగా మారుతోంది. ముఖ్యంగా క్రైస్తవ వర్గం ఓటర్లు ఆయన వైపు మొగ్గు చూపే అవకాశముందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ వర్గానికి రాష్ట్ర స్థాయిలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం లేకపోవడం కూడా దీనికి కారణంగా చెప్పవచ్చు. దీంతో ఆ వర్గం ఓట్లను ఆకర్షించడంలో టీవీకే కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఇంకా ఒక ముఖ్యమైన అంశం ఆయన సినీ ప్రభావం. భారీ ఫ్యాన్ బేస్, ముఖ్యంగా యువతలో ఉన్న ఆదరణ ఆయనకు రాజకీయంగా ప్లస్ అవుతోంది. ఈ క్రేజ్‌ను ఓట్లుగా మార్చుకునే దిశగా ఆయన బృందం వ్యూహాలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

## పురుషులకు ఎంట్రీ లేని టెంపుల్స్

న్యూఢిల్లీ : కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం మరోసారి గట్టిగా సమర్థించింది. ఇది మహిళల పట్ల చూపుతున్న వివక్ష కాదని, శతాబ్దాలుగా వస్తున్న మతపరమైన ఆచారాలను గౌరవించడమేనని సుప్రీంకోర్టుకు విన్నవించింది. మన దేశంలో కేవలం మహిళలకు మాత్రమే పరిమితమైన, పురుషులను అనుమతించని ఆలయాలు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది. శబరిమల కేసుపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ.. భక్తి అనేది స్త్రీ, పురుషాధిక్యతలకు సంబంధించిన అంశం కాదని పేర్కొన్నారు. పురుషులకు ప్రవేశం లేని ఆలయాలు: దేవి భగవతి వంటి ఆలయాల్లో పురుషుల ప్రవేశంపై ఆంక్షలు ఉన్నాయని, ఇది కూడా ఆచారంలో భాగమేనని తెలిపారు. మహిళల వేషధారణలో పురుషులు: కేరళలోని మరో ఆలయంలో పురుషులు మహిళల వేషధారణలో వెళ్లే ఆచారాన్ని ప్రస్తావిస్తూ.. మతపరమైన విశ్వాసాలను రాజ్యాంగపరమైన వివక్షతో ముడిపెట్టలేమని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 2018లో శబరిమలలో అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

## పోచమ్మ దేవాలయానికి భూమి పూజ



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 12. అంకిరెడ్డిపల్లి (వీరానగర్) ఎస్సీ కాలనీలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సిందం శశికాంత్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిందం శశికాంత్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం గెలిచినా, ఓడినా పోచమ్మ దేవాలయం నిర్మించి ఇస్తానని చెప్పానని, ఆ మాటకు కట్టుబడి ఈరోజు భూమి పూజ నిర్వహించామని తెలిపారు. ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పలువురు నాయకులు హామీలు ఇచ్చినా అమలు చేయలేదని, కానీ ప్రస్తుత సర్పంచ్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని దేవాలయానికి భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్మల్ల సత్యనారాయణ, కె.భిక్షపతి, సూరంపల్లి కనకయ్య, బాల్ నర్సయ్య, కృష్ణ, సుంచు యాదగిరి, రాజయ్య, శ్రీనివాస్, గజ్వేల్ యాదగిరి, కిష్టయ్య, ఎల్లయ్య, నాగమల్లు సూరంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## బక్కి వెంకటయ్య కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 12. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి జీవితంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ వేడుకలు బంధుత్వాలను మరింత బలోపేతం చేస్తాయని, సమాజంలో ఆనందాన్ని పంచే ఇటువంటి శుభకార్యాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ నిశ్చితార్థ వేడుకలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొని వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి దేవస్థానం 42వ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో మైనంపల్లి

మల్కాజిగిరి,ఏప్రిల్12(ప్రజా కలం ప్రతినిధి) మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శివపురి కాలనీ శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి దేవస్థానం 42వ బ్రహ్మోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో 10వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాల పూజ కార్యక్రమాలు ఆదివారంతో పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,లక్ష్మీ కాంత్ రెడ్డి, చంద్రశేఖర్,గుండా నిరంజన్ జి ఎన్ వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ వినోద్ యాదవ్, సత్యమూర్తి యూసుఫ్ భాయ్, బాబు, సత్యనారాయణ,సయ్యద్ మబ్బు, పిట్టల నాగరాజు సురేష్ సింగ్ శ్రీరామ్ యాదవ్ రాందాస్ సంతోష్ ముదిరాజ్ సందీప్ గౌడ్ ఆశ శారద సిరిగిరి రాజు రామచందర్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

## - శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 12(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. రాష్ట్ర



వ్యాప్తం ఆదివారం వేలుబడిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో నిర్మల్ జిల్లా 73.43 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ స్థానంలో నిలిచిందని, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 62.93 శాతం ఉత్తీర్ణతతో 12వ స్థానాన్ని సాధించిందని పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన ఈ విజయంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. అనుత్తీర్ణులైన విద్యార్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా, పట్టుదలతో మళ్లీ ప్రయత్నించి విజయాన్ని అందుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కలెక్టర్ అభినందించారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించి, జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

# బట్రాజుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా అర్వరాజు నరేందర్ రాజు...

కామారెడ్డి ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర బట్రాజుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎన్నికలు నిర్వహించినట్లు ఆ సంఘం మాజీ ప్రచార కార్యదర్శి ప్రసాద్ రాజు భట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బట్రాజుల సంఘం



ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో అర్వరాజు నరేందర్ రాజు అధ్యక్షుడిగా గెలుపొందగా, యూత్ అధ్యక్షులుగా సాయి సుమంత్ విశ్వరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బట్టు పద్మజ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధి, ఐక్యత, సామాజిక సేవల కోసం కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేసినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపి వారి నాయకత్వంలో సంఘం మరింత పురోగతి సాధించాలని సంకల్పం వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించామన్నారు.

# శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన పి వై ఆర్...

కామారెడ్డి (ఎల్లారెడ్డి) ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని ఆదివారం విగ్రహ దాత, బిజెపి సీనియర్ నాయకులు పైడి



ఎల్లారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువతతో కలిసి శివాజీ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయించిన స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. అంతకు ముందు శివనగర్ నుండి యువకులతో కలిసి భారీ బైక్ ర్యాలీగా మత్తమాల గ్రామానికి ఆయన వెళ్లారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షుడు నర్సింలు, గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎల్లారెడ్డి మండల టాపర్ గా గురుకుల విద్యార్థి మధుసూదన్...

కామారెడ్డి (ఎల్లారెడ్డి) ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో 938/1000 మార్కులు సాధించిన స్థానిక



సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి బి. మధుసూదన్ మండల టాపర్గా నిలిచాడని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న మధుసూదన్ అద్భుత ప్రతిభ కనబరిచి మండల టాపర్గా నిలవడం తమ కళాశాలకు గర్వకారణం అని ఆయన కొనియాడారు. విద్యార్థి కష్టపడి చదవడం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస్ కూడా విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అత్యధిక మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మధుసూదన్ ను కళాశాల అధ్యాపకులతో పాటు తోటి విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ముంబైలో మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలన్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 12:

జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ముంబై సిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముంబైలోని ఇస్లాం జింఖానాలో "ఈద్ మిలన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ మతాల ప్రతినిధులు, ప్రముఖ పౌరులతో సహా సుమారు 220 మంది హాజరయ్యారు. ఈద్ పండుగ న్యాయమైన, అణచివేత లేని శాంతి సమాజ స్థాపనకు ప్రతీక అని ముఖ్య అతిథిగా డిల్లీ నుంచి విచ్చేసిన సలీం ఇంజనీర్ అన్నారు.

ఇలాంటి వేదికలు ఉమ్మడి విలువల ద్వారా సామాజిక విభేదాలను తగ్గించడంలో సహాయపడతాయని సిటీ నాజిమ్ హుమాయున్ షేక్ పేర్కొన్నారు. ఇస్లాం లోని జకాత్, ఫిత్రా అనేవి సామాజిక న్యాయానికి కీలక సాధనాలని ఇలియాస్ ఖాన్ ఫలాహి నొక్కిచెప్పగా, మాజీ ఎమ్మెల్యే యూసుఫ్ అబ్రహానీ ఇలాంటి సామరస్య ఈద్ మిలన్ చొరవను అభినందించారు. మరో ఎమ్మెల్యే అబు అసిమ్ అజ్మీ, రిటైర్డ్ జస్టిస్ అభయ్ థిప్సే ఐక్యత, న్యాయం, సోదరభావాన్ని నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా సత్యం దాస్ మహారాజ్, అన్వల్ రక్షక్, హర్వీందర్ సింగ్ కాల్సా, ఫాదర్ మైకెల్ సెబాస్టియన్, మౌలానా అనీస్ అష్రఫీ, హేతక్షి జైన్‌ల తదితర ధర్మ గురువు లతోసహా వివిధ వర్గాల ప్రతినిధులు కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇస్కాన్ సంస్థ ప్రముఖులు కేశవ్ చంద్ర దాస్‌కు "హీరో ఆఫ్ ది సొసైటీ" పురస్కారంతో నిర్వాహకులు సత్కరించారు. శాంతి, మత సామరస్యం నిబద్ధతతో కార్యక్రమం ముగిసింది.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్

# క్రిటికల్ కేర్ విజయవంతం..



హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో 58 సంవత్సరాల వ్యక్తి తీవ్ర శ్వాసకోశ సమస్యలు,అధిక జ్వరం,దగ్గు,శ్వాస వైఫల్యంతో ఆయనకు గతంలో పల్మనరీ ట్యూబర్‌కులోసిస్ ఉండటంతో పాటు Combined Pulmonary Fibrosis and Emphysema (CPFE) కారణంగా ఊపిరితిత్తుల పనితీరు చాలా తక్కువగా ఉంది. ఈ పరిస్థితి చికిత్సను అత్యంత క్లిష్టంగా చేసింది.

నిర్ధారణలు:

-తీవ్రమైన రెండు ఊపిరితిత్తుల న్యూమోనియా

-అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ (ఆర్డీఎస్)

-సెప్టిక్ షాక్,తక్కువ రక్తపోటు మరియు అధిక గుండె వేగం

ల్యాబ్ ఫలితాలు:

CRP: 350 mg/L

- ప్రోకాల్సిటోనిన్: 45 ng/mL

-మొత్తం తెల్ల రక్తకణాల సంఖ్య: 26,000..

డా. అభిజాన్ ఎన్ (Consultant Interventional Pulmonologist - MBBS,DNB,EDARM) పర్యవేక్షణలో రోగిని ICU లో ఉంచి,వెంటిలేటర్ సహాయం,ఇనోట్రోప్స్,బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీబయోటిక్స్‌తో చికిత్స,ముఖ్యమైన మలుపు తొలిదశలోనే చేసిన బ్రాంకోస్కోపీ ద్వారా వచ్చిందనీ అందులో పూర్తిగా డ్రగ్-రెసిస్టెంట్ అయిన Klebsiella మరియు Serratia marcescens బ్యాక్టీరియా గుర్తించబడ్డాయి. దీనివల్ల సరైన యాంటీబయోటిక్ చికిత్సను వెంటనే ప్రారంభించారు.

**ఈ కేసు ఎందుకు ప్రత్యేకం..?**

-తీవ్రమైన ARDS మరియు సెప్టిక్ షాక్

-పూర్తిగా మందులకు నిరోధకత ఉన్న ఇన్ఫెక్షన్

-CPFE కారణంగా ఊపిరితిత్తుల సామర్థ్యం చాలా తక్కువ

-వెంటిలేషన్ తర్వాత బ్రతికే అవకాశాలు చాలా తక్కువగా ఉండటం

ఈ అన్ని సవాళ్లను అధిగమిస్తూ రోగి గణనీయంగా కోలుకున్నారు. కారణాలు:

-సమయానికి ICU చికిత్స

-షాక్‌ను కచ్చితంగా నియంత్రించడం

-తొలిదశలో బ్రాంకోస్కోపీ

-సరైన యాంటీమైక్రోబియల్ చికిత్స

-క్రమబద్ధమైన పుల్మనరీ రీహాబిలిటేషన్

డా.లక్ష్మి దీపక్ నాగుల్,ICU టీమ్ మరియు నర్సింగ్ స్టాఫ్ అందించిన సమన్వయంతో కూడిన చికిత్స వల్ల ఈ విజయవంతమైన ఫలితం సాధ్యమైంది. రోగి విజయవంతంగా వెంటిలేటర్ నుంచి బయటపడి,ICU నుండి వార్డుకు మార్చబడి,చివరికి కేవలం 1 లీటర్/నిమిషం ఆక్సిజన్ సహాయంతో స్థిరమైన ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. ఈ కేసు ముందస్తు చికిత్స,ఆధునిక క్రిటికల్ కేర్, టీమ్‌వర్క్‌తో అత్యంత ప్రమాదకరమైన ఊపిరితిత్తుల రోగులను కూడా విజయవంతంగా కాపాడగలమనీ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో మోషన్ కాలేజీ విద్యార్థుల సత్తా




వరంగల్ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోషన్ కాలేజీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు.

బైపీసీ మొదటి సంవత్సరంలో పెంట్కార్ లిఖిత 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి తొలి ర్యాంక్ దక్కించుకుంది. ఎంపీసీ రెండవ సంవత్సరంలో బిట్ల హాసని 994 మార్కులు, తీర్థల అశ్విత 993 మార్కులు, పల్లిక శ్రీ వర్ధత 992 మార్కులు, దేవాన్స్ చౌహాన్ 992 మార్కులు, ఇమ్మడి శరణ్య 991 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. అలాగే ఎంపీసీ మొదటి సంవత్సరంలో కంచ అశ్వర్య 466 మార్కులు, బొమ్మిడి రక్షిత 465 మార్కులు, దొంత సంజన 465 మార్కులు సాధించారు. వీరితో పాటు మరెందరో విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులను చైర్మన్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారపెల్లి సమ్మయ్య, అధ్యాపకులు అనూప్ కపూర్, పాఠక్, సీనియర్ అధ్యాపకులు సరోత్తంరెడ్డి, బిక్షపతి గౌడ్, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది మండల రాజు, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, శనిగరపు సుమన్, మౌనిక, కడారి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ

## ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం.

పాలేరు ఏప్రిల్ 12 (ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని లింగారంతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గన్యతండాలో నూతనంగా నిర్మిస్తున్న సంత్ సేవలాల్ మహారాజ్, మేరమ్మ యాడి ఆలయాల నిర్మాణానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, రూ. 50,000 నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తున్న ఆయన, గతంలో తండా పర్యటన సమయంలో ఆలయ నిర్మాణానికి సహాయం చేస్తానని ఇచ్చిన హామీని ఈరోజు నెరవేర్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన పాలేరు మాజీ ఎమ్మెల్యేకందాళ ఉపేందర్ రెడ్డి , "గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల నిర్మాణం సమాజంలో ఐక్యతను పెంచుతుంది. నా సామర్థ్యాన్ని అందిస్తూ, భవిష్యత్తిల్లో కూడా ఇలాంటి సేవలకు సహకరిస్తాను" అని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్యా బాలకృష్ణ, శేషగిరి, బారి మాల్సూర్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, సైదుబాబు, మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కన రాందాస్, కిషన్ రామూర్తి, శ్రీను, మంగ్య, వీరన్న, మహేందర్, బాలాజీ తదితర ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సహాయం గ్రామంలో ఆలయ నిర్మాణాన్ని వేగవంతం చేస్తుందని, కందాళ ఉపేందర్ రెడ్డి సేవలు గుర్తుండిపోతాయని స్థానికులు చెబుతున్నారు.

# ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన పేదింటి విద్యా కుసుమం, ఘన సన్మానం ఉపేందర్ రెడ్డి.

పాలేరు ఏప్రిల్ 12( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రం బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో సెకండ్ ఇయర్ ఎంపీసీ





గ్రూప్‌లో అసాధారణ ప్రతిభ కనబరచిన కొక్కిరిణి వీరన్న, రేణుకా దంపతుల కుమారుడు కొక్కిరిణి రవి (983/1000 మార్కులు)ను ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. కటిక పేదరికంలో పుట్టి పెరిగినప్పటికీ, తల్లిదండ్రుల ప్రోద్దబాటు, ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుతూ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణం. భవిష్యత్తులో ఉన్నత విద్యలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, మండలంలో అత్యుత్తమ ప్రతిభాధారులలో బైక్ మెకానిక్ సంగిశెట్టి నాగర్జున కుమారుడు హరినాథ్‌ను, కొక్కిరిణి పాపయ్య కూతురు వినోదను కూడా బీపీసీ గ్రూప్‌లో 910/1000 మార్కులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొక్కిరిణి రమేశ్, స్థానిక నాయకులు పిట్టల వేణు, గుండా విజయ్‌పాల్ రెడ్డి, కొక్కిరిణి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పై చేయి....

కామారెడ్డి ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెల్లడయ్యాయి. కామారెడ్డి జిల్లాలో వెల్లడైన ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో



జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి మొత్తం 4,89,123 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 3,23,807 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. 66.20 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 5,07,948 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 70.58 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరంలో మొత్తం 2,49,110 మంది బాలికలు పరీక్షలు రాయగా 1,85,331 మంది పాసయ్యారు. 74.40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక బాలురు 2,40,013 మంది పరీక్షలు రాయగా 1,38,475 మంది ఉత్తీర్ణులయ్యారు. 57.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 2,54,050 మంది బాలికలు పరీక్షలు రాయగా 1,99,813 మంది ఉత్తీర్ణత సాధించారు. 78.65 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 2,53,898 మంది బాలురు పరీక్షలు రాయగా 1,58,677 మంది పాసయ్యారు. 62.50 శాతం ఉత్తీర్ణత నమోదైంది.




## స్టేట్ టాప్ ర్యాంక్స్ తో రెజోనెన్స్

# విజయఢంకా

హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఇంటర్ మొదటి,రెండో సంవత్సర ఫలితాల్లో హనుమకొండ లోని రెజోనెన్స్ విద్యాసంస్థలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి చెందిన పొన్నాల వరుణ్ 468/470,కప్పలి తనుశ్రీ 468/470,దొనిచెన్ సహజ 468/470 మార్కులు సాధించి పక్కగా స్టేట్ సెకండ్ ర్యాంక్స్ సాధించారు. BIPC విభాగంలో గుమ్మడవెల్లి మహతి 438/440,బంక వైష్ణవి 437/440,సఫియా కౌసర్ 437/440,లక్ష్మిప్రసన్న 437 /440 మార్కులు సాధించారు. MPC రెండవ సంవత్సరం విభాగంలో జె.సాయి కీర్తన్ 995,నారోజు హర్షల్ 994,దంతే వర్ష 994 మార్కులు,BIPC విభాగంలో గండ్ర శ్రీజ 991,సుఫియా తబస్సుమ్ 989 మార్కులు సాధించారు.

రెజోనెన్స్ విద్యాసంస్థలు జె.ఈ.ఈ.,నీట్ జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యంత విలువైన ర్యాంకులతో పాటు రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా ఫలితాల్లోనూ తమదే పైచేయి అని నిరూపించారు. ఫీజ మొదటి సంవత్సరం విభాగంలో స్టేట్ రెండవ ర్యాంకు 468/470 మార్కులు ముగ్గురు విద్యార్థులు,స్టేట్ మూడవ ర్యాంకు 467/470 పదకొండు మంది విద్యార్థులతో పాటు 465 పైన 63 మంది 460 పైన 24 మంది సాధించారు. MPC మరియు BIPC రెండవ సంవత్సరం విభాగంలో స్టేట్ టాప్ ర్యాంక్స్ 991,990 మార్కులతో పాటు 980 పైన 181 మంది సాధించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రెజోనెన్స్ చైర్మన్ శ్రీ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు,స్ఫూర్తిని మొదటి సంవత్సరం నుండే ప్రతి సంవత్సరం ఎంతో కీలైన జాతీయ స్థాయి జె.ఈ.ఈ. ఈ,మరియు నీట్ పోటీపరీక్షల్లో ధాలా గొప్ప ర్యాంకులు సాధిస్తూ IIT లలోను,NITలోను మరియు మెడికల్ కాలేజీలలోను సీటు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తపరిచారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జె.ఈ.ఈ. అడ్వాన్స్ డి అండ్ నీట్ పోటీ పరీక్షలలో మరియు TSEAPCET ఇంకా ఇతర పోటీ పరీక్షలలో అత్యంత విలువైన టాప్ ర్యాంక్స్ సాధించాలనో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి,డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,జూూ లెక్కల రమ్యరాజిరెడ్డి, అకాడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు,అన్ని బ్రాంచిల ప్రిన్సిపాల్స్ వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.




## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన తాడిచెర్ల కళాశాల అణిముత్యాలు

### - మాజీ ఎంపిపి మలహాల్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

మల్హార్, ఏప్రిల్ 12 ప్రజాకలం ప్రతినిధి... ఇంటర్మీడియట్ ఫలితాల్లో మల్హార్ మండలం తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా పన్నాల సాత్విక (ఫీజ ఫస్ట్ ఇయర్) 470కి 466 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. పన్నాల సాత్విక: 466/470 (రాష్ట్ర 3వ ర్యాంకు) ముడితనపెల్లి అభినవ్: 448/470 రామిడి అనూష: 974/1000 (కళాశాల టాపర్ – సెకండ్ ఇయర్) రామిడి సిరి చందన: 971/1000 ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు విద్యార్థులను ఘనంగా



సన్మానించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా రాణించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, నాయకులు అర్ని ఉదయ్ పటేల్, ఎండి అజ్మత్ అలీ, రామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో

# శివాని కాలేజీ విశ్వరూపం




హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

ఇంటర్మీడియట్ ఫలితాలలో శివాని కళాశాలల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా శివాని కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ ఎం పీ సీ రెండవ సంవత్సరం విభాగంలో నేరెళ్ల రిషిత 1000 గాను 995,చక్రికా 994,నవ్య 994, సంధ్య 994,రంజిత్ 994,బైపీసీ విభాగంలో సహస్ర శ్రీ 995,ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో మేకల శ్రావ్య కు 470 గాను 468,అఖిలేష్ యాదవ్ 467,రక్షిత466,రిషిక 466,బైపిసి విభాగంలో.. తాళ్లపల్లి వర్షిత 440 గాను 437,వైష్ణవి 436,గాయత్రి 436 సీఈసీ విభాగంలో.. అజయ్ 500 గాను 485 మార్కులు సాధించారని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన ఐ పీ ఈ 2026 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తు ఎం పీ సీ,బై పీ సీ విభాగాల నుంచి మార్కులు సాధించిన శివాని కళాశాలల కరస్పాండెంట్ టి స్వామి గౌడ్,వి. సురేందర్ రెడ్డి,వి.చంద్రమోహన్ డైరెక్టర్లు,రాజు,రమేష్,మురళీధర్,సురేష్,సంతోష్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాలల అధ్యాపకులకు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ గిరిజన విద్యార్థినుల

# విజయదుందుభి



M.Ashwini
2nd Bipc
987/1000



T.Sumantha
1st MPC
467/470



J.kalyani
1st Bipc
437/440

హనుమకొండ ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ గిరిజన ప్రతిభా జూనియర్ కళాశాల( బాలికలు ), పెద్దమంగళ్ళు, వరంగల్ జిల్లా నందు విద్యార్థుల ఇంటర్మీడియట్ (ప్రథమ) మరియు (ద్వితీయ) సంవత్సరాల్లో విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మిని తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఫలితాలు తెలియచేసారు. విద్యార్థి ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎం.పి.సి.బి.ప్రవళిక (981), బి. అంజలి 991, బి.కృతి (981) బై.పి.సి. బి.అశ్విని (987). సాధించినట్లు తెలిపారు. విద్యార్థి ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎ.అనుష (468), టి. సుమంత (467) ఎం.పి.సి.లోబి.శ్రావణి (438), ఎస్. కళ్యాణి (437) మార్కులతో బై.పి.సి.లో సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ విశిష్టమైన ఫలితాలను సాధించినందుకు విద్యార్థులకు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ డి ఎస్ వెంకన్న అభినందనలు తెలిపారు. ఎన్. యశ్విని, అజితల్ శ్రీభాషణి (ప్రిన్సిపాల్) మరియు అధ్యాపక సిబ్బంది మర్యాద తల్లిదండ్రులు అందజేసి హార్దిక అభినందనలు చేశారు. కళాశాలలో చదువుకున్న 158 మంది ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైనట్లు, వారి గ్రేడుల్లో నాలుగు 'ఏ' గ్రేడిలో 158 మంది విద్యార్థుల విజయం అభినందనలు తెలిపారు.



K vaishnavi
1st Bipc
437/440

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by Kalakonda Ramakrishna, Printed at TEJOMAI PUBLICATION H.NO.2-24/98/B L N COLONY ,IDA UPPAL MEDCHAL-MALKAJGIRI, HYDERABAD,"TELANGANA - 500013. , Published from H.NO.10-1-7, BADA BAZAR, BESIDE POTHALINGAIAH TEMPLE, AZAM ROAD, NIZAMABAD, TELANGANA - 503001."Editor: Kalakonda Ramakrishna, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com